# నవ్వు

ప్రఫుల్లచంద్ర

అర్థరాత్రి...... నగరం నిద్రపోతున్నవేళ.... ఆ నిశ్శబ్ద నిశీధిలో...

నగరానికి కాస్త దూరంగా వున్న ప్రముఖ పారిశ్రామికవేత్త రంగనాథ్‌గారి అందమైన భవంతి నుంచి భయంకరమైన శబ్దాలు.... అరుపులూ..... కేకలూ!

ఉలిక్కిపడి లేచిన నౌకర్లు గాభరాగా, భయంభయంగా హాలులోకి పరుగెత్తుకు వచ్చారు. అరుపులు, కేకలూ వినిపిస్తూనేవున్నాయి గాని ఏం జరుగుతోందో తెలియక అయోమయంగా ముఖాలు చూసుకుంటున్నారు వాళ్ళంతా.

దొంగలా? బాంబులా? నక్సలైట్లా?..... ఏమీ అర్థం కావడం లేదు.

మేడ గదిలో నిద్రపోతున్న రంగనాథ్, ఆయన భార్య కమలమ్మ గాభరాగా సగం మెట్లు దిగి ఆత్రంగా హాలులోకి తొంగిచూశారు. అంతవరకూ మెట్లకింద దాక్కున్న ఐదేళ్ళ ప్రియ బయటకొచ్చి "హహహ... ఏప్రిల్ ఫూల్స్! ..... భలే, భలే" అరుస్తూ చప్పట్లు కొడుతూ డాన్స్ మొదలుపెట్టింది.

భయంతోనూ, ఆందోళనతోనూ బిగుసుకుపోయిన నౌకర్లను చూస్తోంటే పరమానందంగా ఉందామెకు.

అంతమందినీ భయాందోళనలకు గురిచేసినవి అరుపులూ, కేకలూ కావు! అధికశక్తిగల మ్యూజిక్ సిస్టమ్ గరిష్టస్థాయిలో అందజేస్తున్న పాప్ సంగీతం అని తెలుసుకున్న నౌకర్లకు ఒళ్ళు మండిపోయింది. నిద్రాభంగం అయినందుకు లోలోనే తిట్టుకుంటూ వాళ్ళు తమ గదుల్లోకి వెళ్ళగానే - గబగబా మెట్లు దిగి మ్యూజిక్ ఆపివేసి, కూతురు నడ్డిమీద రెండు ఒడ్డించి గిరుక్కున తిరిగి మెట్లెక్కుతూ ఆగి కూతురు వైపొకసారి చూసి ఉలిక్కిపడ్డాడు రంగనాథ్. ఎందుకంటే......

దెబ్బపడగానే నవ్వు ఆపి కణకణలాడే కళ్ళతో తండ్రివేపే చూస్తోంది ప్రియ. ఆ కళ్ళలో కసి! పగ! ముఖంలో పగపట్టిన, నాగు!

గబగబా మెట్లెక్కి తనగదిలో మంచం మీద వాలిపోయాడు గాని నిద్ర పట్టలేదు. లేచి పచార్లు మొదలుపెట్టాడు.

బిజినెస్‌లో ఒక్కొక్క మెట్టూ ఎక్కుతూ తనకంటూ ఒక ఇమేజ్ ఏర్పరచుకున్న రంగనాథ్ చూపుడు వేలు కదలికతో తన సామ్రాజ్యాన్ని శాసించగల స్థితప్రజ్ఞుడు. అదరక, బెదరక ఏ సమస్యనైనా నిబ్బరంగా పరిష్కరించగల సమర్థుడు. అందరూ ఆయనంటే భయభక్తులతో మెలుగుతారు. ఆయన మాట సుగ్రీవాజ్ఞ.

కాని, స్వంత యింటిలో మాత్రం..... వేలెడంత ప్రియకు ఆయన లోకువ!




ప్రియ ఎవరి మాటా వినదు. అర్థరాత్రి లేచి పాయసం కావాలంటుంది. అదీ అమ్మ స్వయంగా చేయాలి! తీరా చేస్తే - పాయసం వద్దు, టీ కావాలి అంటుంది. టీ చేస్తే బోర్నవీటా కావాలి! కూరలు అస్సలు తినదు. అన్నంలో పంచదార కావాలి. హోదాకు తగ్గట్టు అన్నంలో గ్లూకోజు కలిపి యిస్తుంది కమలమ్మ.

కూతురు గంభీరంగా కనిపిస్తే చాలు తల్లడిల్లిపోతుంది తల్లి. "ప్లీజ్! నవ్వరా నాతల్లీ! ప్లీజ్!" అని బ్రతిమాలుతుంది.

"ప్లీజ్, ప్లీజ్ అంటూ పిల్లల్ని బ్రతిమాలడం కాదు, నాలుగు తగలనిస్తే గాని పిల్లలు దారిలో పడరు" అని రంగనాథ్ అభిప్రాయం.

అడుగడుగునా బ్రతిమాలే అమ్మంటే ప్రియకిష్టం. అప్పుడప్పుడు తగలనిచ్చే తండ్రంటే ద్వేషం - ఆమెకు.

ప్రియకోసం ఆయన ప్రేమతో తెచ్చే బొమ్మలు మర్నాడే కీళ్ళూడి పెంటకుప్పలో ఉంటాయి! ఫ్రాక్‌లు మర్నాడే చీలికలూ, పేలికలూ అవుతాయి. ఆయన ప్రియకెంత దగ్గరగా జరగాలనుకుంటే ఆమె అంత దూరంగా జరుగుతోంది.

ప్రియను కఠశిక్షణతో పెంచడానికని నియమించిన ఆయా రెండు రోజుల్లోనే పారిపోయింది. రెసిడెన్షియల్ స్కూలులో ప్రియని చేర్పిస్తే ఆమె దాష్టికాన్ని భరించలేక వారంలోనే యింటికి పంపేశారు. దాన్ని ఎలా దారిలో పెట్టాలో తెలియక రంగనాథ్ సతమతమై పోతోంటే కమలమ్మకు మాత్రం ఏ బాధా లేదు. కూతుర్ని తమ మార్గంలోకి తిప్పుకునే కంటే తామే కూతురు మార్గంలో ప్రయాణించడం సుఖం అని ఆమెకు

తెలిసిపోయింది.

ప్రియను నిద్రపుచ్చి కమలమ్మ బెడ్‌రూంలోకి వచ్చేసరికి యింకా రంగనాథ్ పచార్లు చేస్తూనే వున్నాడు.

"ఇంకా నిద్రపోలేదూ? ఏదో చిన్నపిల్ల! సరదాగా అల్లరి చేస్తే కొంప మునిగిపోయినట్లు ఆ పచార్లు ఏమిటీ?" భర్తని మృదువుగా మందలిస్తూ మంచం మీద కూర్చుందామె.

"పిల్లా అదీ?! పిశాచం! పిల్లపిశాచం!" అక్కసుగా అన్నాడు రంగనాథ్.

"చాల్లెండి! పిల్లలు అల్లరిచేయరా ఏమిటి? అల్లరి చేయకుండానే మీరు పెద్ద అయారా?" అని నవ్వింది కమలమ్మ.

రాత్రంతా రంగనాథ్‌కి జాగారమే.

అయితే ఆయన కొక్కటే సంతృప్తి. ప్రియకు శుద్ధ వ్యతిరేకం - ఆమె కన్నా మూడేళ్ళు ముందు పుట్టిన వర్ధన్. శ్రద్ధగా చదువుకుంటూ బుద్ధిగా మసలుకుంటున్నాడు. తనకు తగిన వారసుడు! ప్రియ, వర్ధన్ లాంటి శుద్ధ వ్యతిరేకులు ఒకే గర్భంలో జన్మించడం వింతగా అనిపించవచ్చుగాని అసహజం కాదు. ఒకే సముద్ర గర్భంనుంచి హాలాహలం, అమృతం రెండూ పుట్టాయిగా!

* * *

తండ్రికి ఆగ్రహం కలిగించడమే జీవిత ధ్యేయం అయినట్టు ప్రవర్తించే ప్రియ - తండ్రి గుండెలో ముల్లు లాగానే పెరిగింది. హైస్కూలులోను, ఆ తర్వాత కాలేజీలోనూ చరిత్ర సృష్టించింది. చదువులో, తెలివితేటల్లో, మార్కుల్లో - కాదు. అల్లరి చేస్తూ, టీచర్స్‌ని ఎదిరిస్తూ, బోయ్‌ఫ్రెండ్స్‌తో విచ్చలవిడిగా తిరగడంలో! ఆ విషయాలు చెవిన పడుతున్నా, రంగనాథ్ కూతుర్ని ఏమీ చేయలేక గుర్రుగా చూస్తూ ఉండిపోయేవాడు.

చివరకు ఆయన భయపడినంతా అయింది.

ఒక రాత్రి తొమ్మిది గంటల వేళ - ముందూ, వెనకా జుట్టు తప్ప మరేమీ లేని ఒక మిస్టర్ జుట్టు - సోఫాలో కాలుమీద కాలేసుకుని కూర్చున్నాడు. అతని వెనక - కండలు దండిగా కనిపించేటట్టు చేతులు లేని చొక్కాలూ, చీలికలూ, పేలికలుగా వున్న నిక్కర్లు ధరించి, దండకారణ్యం నుంచి అప్పుడే దిగుమతి అయిన అడవి మనుషుల్లాంటి నలుగురు -

వాళ్ళకెదురుగా సోఫాలో రంగనాథ్ - ఆయన వెనక నిటారుగా నిల్చున్న వర్ధన్ - సగం మెట్లు దిగి నిలబడిపోయిన ప్రియ - ఆ వెనక కమలమ్మ.

"నేనూ మీ అమ్మాయీ ప్రేమించుకున్నాం" అని ఆగి, చిన్నగా నవ్వుతూ మెట్ల మీదున్న ప్రియవైపు ఒక లుక్ పారేసి "అనుమానమైతే మీ అమ్మాయినే అడగొచ్చు" అన్నాడు మిస్టర్ జుట్టు.

ప్రియ సంగతి తెలిసిన రంగనాథ్ అనుమానించలేదు!

"మర్యాదగా మా వివాహం జరపండి. లేకుంటే..." విలన్‌లాగ నవ్వాడు. "మా యింటికొచ్చి, మా సోఫాలో కూర్చుని, మమ్మల్నే బెదిరిస్తావా?" అరుస్తూ ముందుకొచ్చాడు వర్ధన్ ఆవేశం ఆపుకోలేక.

అంతే. అడవి మనుషులిద్దరు వర్ధన్ మీదకు, ఇద్దరు రంగనాథ్ మీదకు లంఘించి, వాళ్ళ చేతులు వెనక్కి విరిచి పట్టుకొని వీపు మీద పిడిగుద్దులు కురిపించారు. వర్ధన్ కిందపడి విలవిల తన్నుకుంటూ వుండగా, గుద్దులు తింటూనే రంగనాథ్ మెట్లవైపు చూశాడు.

ప్రియ నవ్వుకుంటోంది. ఆమె ముఖం ఆనందంతో వెలిగిపోతోంది!

ఆ గుద్దులు రంగనాథ్ శరీరాన్ని బాధించాయి గాని కూతురు నవ్వు మాత్రం హృదయాన్ని ఛేదించి మనస్సుని ముక్కలు చేసేసింది. గ్లాసులు భళ్ళు మనిపించడం ప్రియకు అలవాటే. ఇప్పుడు తండ్రి హృదయాన్ని భళ్ళుమనిపించింది.

"ప్రియా! పోదాం, పద! నీ సూట్‌కేసు తెచ్చుకో" అరిచాడు మిస్టర్ జుట్టు.

* * *

వారం రోజుల్లో శారీరకంగా, మానసికంగా తండ్రీ కొడుకూ కోలుకున్నాక - జరిగిందేదో జరిగింది. అమ్మాయికి సవ్యంగా వివాహం చేసి అత్తవారింటికి పంపితే బాగుంటుందని కోరిక వెల్లడించింది కమలమ్మ.

కొరకొరా భార్య వైపు చూస్తూ ఉండిపోయాడు రంగనాథ్. భార్య మతిమందాన్ని భర్త భరించక తప్పదు కదా!

భర్త మౌనం చూసి మెత్తబడినట్టు భావించింది కాబోలు - పదిరోజుల్లో మంచి ముహూర్తం వుందని పంతులు గారు చెప్పారు అంది మృదువుగా.

ఒక్కసారిగా రెచ్చిపోయిన రంగనాథ్ - నోట్ల కట్టలూ, చెక్కుబుక్కూ ఆమె మీదకు విసిరేసి "దాని పెళ్ళి నువ్వే చేయించు! ఎవరైనా అడిగితే - పెళ్ళికూతురు తండ్రి చచ్చాడని చెప్పు!" అంటూ విసురుగా వెళ్ళిపోయాడు.

ఆయన బాధ ఆమె కర్థం కాదు. ఆమె మేదకత్వం ఆయన కామోదం కాదు.

* * *

రంగనాథ్ ఇంటిలో అడుగుపెట్టగానే - సోఫాలో కూర్చున్న కమలమ్మ, ఆమె ఒడిలో తల పెట్టుకుని కింద కూర్చున్న మిసెస్ జగన్ దిగ్గున లేచి నిల్చున్నారు.

మిసెస్ జగన్‌ని ఆ సమయంలో అక్కడ చూసి ఆశ్చర్యపోయి పలకరించాలా వద్దా అని కాబోలు కాసేపు తటపటాయించి "హలో, మిసెస్ జగన్! బాగున్నారా?" అనేసి ఒక పనయిపోయినట్టు చకచకా మెట్లెక్కి తన గదిలోకి వెళ్ళిపోయాడు రంగనాథ్. కనిపిస్తే శత్రువునైనా మర్యాదగా పలకరించడం ఆయన సంస్కారం!

ఆయన వెళ్ళిపోవడం చూసి ఏం చేయాలో తోచక అలాగే నిలబడిపోయారు మహిళలిద్దరూ. మిసెస్ జగన్ కయితే కన్నీళ్ళు తిరిగాయి. అది చూసి కమలమ్మ ఏడ్చింది.

రంగనాథ్ స్నానం చేసి బట్టలు మార్చుకొని టీ కోసం కిందకు వచ్చేసరికి వాళ్ళింకా అలా నిలబడే వున్నారు.

భర్తను చూస్తూనే "మన అమ్మాయి వచ్చేసిందండీ! ఇంకెప్పుడూ వెళ్ళదట" అంది కమలమ్మ దుఃఖమూ ఆనందమూ కలగలిసిన స్వరంతో.



## అభిమానికి ఆశాభంగం

మాధురీ దీక్షిత్‌ను గొప్పగా పొగడడమే గాక, ఆమె ప్రధానతారగా తీసిన చిత్రం 'గజగమని' బాక్సాఫీసు వద్ద ఘోరంగా విఫలమవడం ప్రముఖ చిత్రకారుడు 'హుస్సేన్'ని నిరాశపరచింది.

పైగా ఆ చిత్రం ప్రీమియర్ షోకి కూడా మాధురీ దీక్షిత్ రాకపోవడం విడ్డూరంగానే వుంది. ఈ చిత్రంలో ఆరుకోట్లు నష్టం రావడమేగాక, మాధురీ రాకపోవడం కూడా బాధగానే వున్నా, 'హుస్సేన్' మాత్రం నిర్విచారంగా వున్నాడట!

"నాకు అమ్మాయిలు లేరు. ఉన్నది అబ్బాయి ఒక్కడే!" ఖంగుమన్నాడాయన.

మిసెస్ జగన్ ఉప్పెనలా తండ్రి కాళ్ళమీద విరుచుకుపడి క్షమించమంటూ బావురుమంది.

"పిల్లలు తప్పులు చేస్తూవుంటారు. తల్లిదండ్రులు కాకపోతే మరెవ్వరు క్షమిస్తారు" ఒక జీవిత సత్యాన్ని అలవోకగా సెలవిచ్చింది కమలమ్మ.

అదే హాలులో ఆరునెలల క్రితం ప్రియ నవ్విన నవ్వు ముల్లుగా హృదయాన్ని మరోసారి కలుక్కుమనిపించగా సోఫాలో కూలబడి గంభీరంగా ఉండిపోయాడు రంగనాథ్. ప్రియ ఎక్కిళ్ళుపెడుతూ నిశ్శబ్దంగా రోదిస్తోంది.

టీ తెచ్చి భర్తకిస్తూ ఈ ఆరునెలల కాలంలో అమ్మాయి పడిన క్షోభ వివరించడం మొదలు పెట్టింది కమలమ్మ.

అల్లారుముద్దుగా పెరిగిన ప్రియను ఆ రాక్షసుడు ఆరు నెలల్లో అరవై జీవితాల నరకయాతన పెట్టాడు. శరీరం నిండా సిగరెట్ చురకలు పెట్టాడు. ప్రియ పట్టుకుపోయిన పదిలక్షలూ మింగేసి ఆస్తిలో వాటా రాయించుకు రమ్మని యిప్పుడు తన్ని తగిలేశాడు.

"నేను పెరిగిన విధానం, నా మంకు పట్టుదల ఎంత అనుచితమో అర్థం అయింది. నేను మారిపోయాను డాడీ! నన్ను నేను నిరూపించుకోడాని కొక అవకాశం యివ్వండి డాడీ! నన్ను క్షమించే వరకు మీ కాళ్ళు విడవను" హృదయ విదారకంగా రోదిస్తూ ఆయన కాళ్ళమీద పడింది ప్రియ.

ఇదంతా మరోనాటకం కాదు కదా!

★ ★ ★

అదే హాలు..... మనుషులూ వాళ్ళే. సోఫాలో జగన్.. వెనక నాలుగు అడవి దున్నలు. ఎదురుగా రంగనాథ్, వర్ధన్. మెట్లమీద ప్రియ, కమలమ్మ.

సీన్ అదేగాని డైలాగులు వేరు.

"నేను మీ అమ్మాయి మొగుణ్ణి. తెలుసు కదా" కాలు మీద కాలేసుకొని సిగరెట్ ముట్టించి వెకిలిగా అన్నాడు. రంగనాథ్ మాట్లాడలేదు.

ఆయన మీదకు గుప్పుమని పొగ ఒదిలి "మీ అమ్మాయి నాతో గొడవపడి మీయింటి కొచ్చేసింది. నా బీదరికం వల్ల సమస్యలొస్తున్నాయి. నా భార్య వాటా ఆస్తి మాకిచ్చేస్తే యింక కలతలు రావు" మృదువుగా అన్నాడు జగన్.

"ఈ ఆస్తి నా స్వార్జితం. ఆమెకు వాటాలేదు" ఇంకా మృదువుగా అన్నాడు రంగనాథ్.

"జోకులొద్దు! ఈ యిల్లు, మీ బిజినెస్‌లో సగం ఆమె పేరు మీదున్నాయి!"

"వాటిని ఈ మధ్యనే నాపేరుమీదకు మార్చుకున్నాను." అంటూ ప్రక్కనున్న బ్రీఫ్‌కేసులోంచి జెరాక్స్ కాపీలు తీసి జగన్‌మీదకు గిరాటు వేశాడు రంగనాథ్. వాటిని చూస్తూనే రెచ్చిపోయాడు జగన్ "ప్రియ వాటా ఆస్తి నాకు దఖలు పరచకపోతే..... జాగ్రత్త! ఆర్నెల్లక్రితం గుద్దులతో సరిపెట్టాం. ఇప్పుడు గుళ్ళ వర్షమే!" అని రంకెలేస్తూ.

వెంటనే అతని అనుచరులు పొజిషన్‌లో నిలబడి పిస్తోళ్ళు ఎక్కుపెట్టారు. బొమ్మ పిస్తోళ్ళు కావని చెప్పడానికి కాబోలు ఒకడు గాలిలోకి పేల్చాడు. ఈ శబ్దాలూ, రంకెలూ హంగామాతో అందరూ హడలిపోయినా రంగనాథ్ నిశ్చలంగా దరహాసం చిందిస్తూ కూర్చునే వున్నాడు. ఆయన చెయ్యి కోటు జేబులో వుంది. చేతిలో రిమోట్ కంట్రోల్ ఉంది. దాని బటన్ నొక్కగానే....

"హేండ్సప్! కదిలితే కాల్చేస్తా!" గర్జన వినిపించి అందరూ గుమ్మంవైపు చూశారు. అక్కడ - పొజిషన్‌లో నిలబడి పిస్తోలు గురిపెట్టిన ఇన్‌స్పెక్టర్! బిలబిలా పదిమంది పోలీసులు లోనికి దూసుకొచ్చి - ఏం జరుగుతుందో గ్రహించేలోగా దుండగుల పిస్తోళ్ళు స్వాధీనం చేసుకొని వాళ్ళకి బేడీలు తగిలించారు. జగన్ షాక్ అయి తర్వాత భయంతో ఒణికిపోయాడు.

ఇంత జరుగుతున్నా రంగనాథ్ కదలనే లేదు. నిశ్చలంగా కూర్చుని దరహాసం చిందిస్తూ "మిస్టర్ జగన్! జీవితంలోగాని, బిజినెస్‌లోగాని ఒకసారి విజయం సాధించిన ట్రిక్‌ని మళ్ళీ మళ్ళీ ప్రయోగించకూడదు. ఆర్నెల్ల క్రితం నేను సిద్ధంగా లేనప్పుడు గూండాల సాయంతో విజయం సాధించావు. ఇప్పుడా ట్రిక్ పనిచేయలేదు. ఎందుకంటే ఇప్పుడు నేను కౌంటర్ అటాక్ ప్లాన్‌తో సిద్ధంగా వున్నాను! ఈ హాలులో జరుగుతున్నదంతా రహస్యంగా వీడియో తీస్తున్నారు. అది సాక్ష్యంగా పనికొస్తుంది. ఈ క్షణంతో నీ ఆటకట్టు!" అని కాసేపాగి "నువ్వుండే జైలుకి మా లాయరు విడాకుల పత్రం తెస్తాడు. బుద్ధిగా సంతకంపెట్టు" గంభీరంగా అన్నాడు రంగనాథ్.

పోలీసులు జగన్‌ని తీసుకుపోతోంటే వాళ్ళని ఆపి ఆవేశంతో ఊగిపోతూ అతని చెంపలు వాయించింది ప్రియ. ఇంకా కసి తీరక షర్ట్‌కాలర్ దొరకబుచ్చుకొని గుంజింది. జుట్టు పీకింది.

బలవంతంగా విడదీసి పోలీసులు జగన్‌ని జీప్‌వద్దకు నడిపించుకు వెళ్తోంటే - ప్రియ నవ్వింది. గలగలా నవ్వింది. కిలకిలా నవ్వింది. వరద గోదావరిలా పడీపడీ నవ్వింది.

నవ్వుతూనే తండ్రి కాళ్ళ మీద పడింది. ఆయనా నవ్వాడు. కూతుర్ని లేవదీసి హృదయానికి హత్తుకొని మరీ నవ్వాడు. నవ్వుతూ ఉండగానే ఆయనకు కన్నీళ్ళు తిరిగాయి.

"నీలాంటి పిశాచానికి జగన్‌లాంటి సైతానే సరియైన మొగుడు! అమ్మా నాన్నా ఇరవైఏళ్ళలో చేయలేని పని అతగాడు ఆర్నెల్లలో సాధించి నిన్ను దారిలో పెట్టాడు. అతనికి నా థాంక్స్" అని నవ్వాడు వర్ధన్.


అల్లుడిని పోలీసులు పట్టుకుపోతే అందరూ ఎందుకు నవ్వుతున్నారో అర్థంకాకపోయినా, అయోమయంగా కమలమ్మా నవ్వేసింది.

ద్రౌపది నవ్వు భారత యుద్ధానికి దారితీస్తే లక్ష్మణుడి నవ్వు అనుమానానికి తెర తీసింది. ఒక దరహాసం కళ్యాణానికి బాటవేస్తే మరో మందహాసం కయ్యానికి కాలు దువ్వుతుంది. ఎప్పుడెలా నవ్వాలి అనేది తెలుసుకుంటే -

నవ్వే జీవిత మందారం. నవ్వే జీవన సౌరభం!

✽

## బుల్లితెర



### టి.వి. మీడియాలో వర్ధమాన నటి శ్రీవల్లి

టి.వి. రంగంలో కుమారి శ్రీవల్లి మీడియాలో పెరిగిన పోటీని తట్టుకుని తన అందం, నటనతో పలు సీరియల్స్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. సంవత్సరం లోపునే దర్శకుడు శ్రీనివాస్ యాదవ్ దర్శకత్వంలో మూడు సీరియల్స్‌లో నటించి పలువురి ప్రశంసలను అభినందనలను అందుకుంది. ఏ పాత్రకైనా న్యాయం చేకూర్చగల పట్టుదల, దీక్ష గల ఈమె 'ఈపిల్లకు పెళ్ళవుతుంది', 'పవిత్రబంధం', 'కొత్తబాట', 'పండుగవచ్చింది' సీరియల్స్‌లో హీరోయిన్‌గా నటించింది. మరో మూడు సీరియల్స్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. నటీ, నటులలో నటనపరంగానే పోటీవుంటే బావుంటుందని శ్రీవల్లి అంది.

**- నందం రామారావు.**